నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18 వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
గురువారం,9 జనవరి 2025


# పవన్ కళ్యాణ్ సభలో వివిధ శాఖల స్టాల్స్ ఏర్పాటు

**–వ్యవసాయ శాఖ స్టాల్‌ను పరిశీలించిన జిల్లా అధికారి ఎన్. విజయ్ కుమార్**

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురంలో డిప్యూటీ సీఎం వారిచే జనవరి 10 న ప్రారంభించబడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ కార్యక్రమాల సందర్భంగా పిఠాపురం మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేయబడుతున్న ఎగ్జిబిషన్ స్తాల్స్ ను జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. విజయకుమార్ పరిశీలించారు. వ్యవసాయ సిబ్బందికి సూచనలు చేశారు. ఈ మేరకు పత్రికా పకటన విడుదల చేశారు. అనంతరం పిఠాపురంలోని డీసీసీ బ్యాంకును సందర్శించి కౌలు రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణ సదుపాయం కల్పించవలడినదిగా బ్రాంచ్ మేనేజర్ వారిని కోరడమైనదన్నారు. ఈనెల 10వ తారీఖు వరకు పంట రుణాలకు సంబంధించి ఇన్స్యూరెన్స్ ప్రీమియం రైతులు చెల్లించుకొనుటకు అవకాశం కలదని, సున్నావడ్డీ పదకమునకు సంబంధించి సకాలంలో అనగా సంవత్సరం లోపు ఋణాలు తిరిగి చెల్లించినవారికి, రెన్యువల్ చేసుకొన్న రైతులకు కేంద్ర ప్రభుత్వం 4%, మరియు రాష్ట్ర ప్రభుత్వం 3% చొప్పున 7% వడ్డీ తిరిగి రైతుల అకౌంట్‌లోనే జమచేస్తారని, అర్హులైన రైతుల జాబితాలను సంబంధిత బ్యాంక్ మేనేజర్లు తమ పోర్టర్లలో ఈనెల 20 లోపు అప్లోడ్ చేయవసినదిగా కోరినారు. దుర్గాడ అచ్చారావు అనే కౌలు రైతుకు జిల్లా వ్యవసాయ అధికారి చేతుల మీదుగా ఋణ సదుపాయం కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం వ్యవసాయ శాఖ అధికారిని పి. స్వాతి, మండల వ్యవసాయ శాఖ అధికారి అచ్యుతరావు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగ ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలు ప్రభుత్వం చెల్లిస్తుంది

**– కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వంలా కాకుండా, ఈ ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక బకాయలు త్వరలో చెల్లిస్తుందని కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్ పేర్కొన్నారు. కాకినాడలో నాల్గవ రోజు స్వర్ణోత్సవాలు రాష్ట్ర యుటిఎఫ్ అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాకినాడ ఎంపీ ఉదయ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల బకాయిల విషయం తాను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. ప్రభుత్వం త్వరలో వీటిని చెల్లిస్తుందని ఆయన తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో రోడ్లు అభివృద్ధి మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు. జల జీవన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం 21 వేల కోట్ల రూపాయలు రాష్ట్రానికి మంజూరు చేస్తే, గత ప్రభుత్వం వాటిని సక్రంగా ఖర్చుపెట్టి వినియోగించలేకపోయిందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వ వచ్చిన తర్వాత పరిశ్రమలు, రాష్ట్ర అభివృద్ధి సర్వేగంతో జరుగుతోందన్నారు. భవిష్యత్తులో అందరికీ మంచి ఉపాధి అవకాశాలు ఏర్పడతాయన్నారు. కాకినాడ పరిసర ప్రాంతాల్లో కూడా భారీ ఎత్తున పరిశ్రమలు రానున్న ఆయన చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వం రావడంలో యూటీఎఫ్ ఉపాధ్యాయుల పాత్ర కూడా ఉందని ఆయన ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. యుటిఎస్ స్వర్ణోత్సవాలు లాంటి ఉపాధ్యాయ పండుగలు జరగటం ఈ సమాజానికి ఎంత అవసరమన్నారు. కాకినాడ జిల్లా విద్యాశాఖాధికారి పిల్లి రమేష్ మాట్లాడుతూ సమస్యలు అధికారుల దృష్టికి నివేదిస్తూ విద్యాభివృద్ధికి నిరంతరం కృషిచేసే తత్వం యుటిఎఫ్ ప్రత్యేకతని పేర్కొన్నారు. యుటిఎఫ్ నిబద్ధతతో పనిచేసే ఒక్కటి ఉపాధ్యాయ సంఘమని ఆయన అభినందించారు. స్వర్ణోత్సవాలు జరుగుతున్న కాకినాడ పిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వీబీ తిరుపాణ్యం మాట్లాడుతూ కళాశాల ప్రాసస్త్యాన్ని వివరించారు. 140 సంవత్సరాలు చరిత్ర కలిగి, రాష్ట్రంలో రెండవ అతిపెద్ద ప్రభుత్వ కళాశాలని చెప్పారు. ఇందులో చదువుకున్న విద్యార్థులు 67 దేశాల్లో వివిధ ఉన్నతశ్రేణుల్లో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేఎస్ ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ మున్సిపల్, మోడల్, పంచాయతీరాజ్, కస్తూరిబా పాఠశాలు ఇలా రాష్ట్రంలో అన్ని మేనేజ్మెంట్ పాఠశాలలు ఒకే విద్యాగొడుగు కిందకు తెచ్చేందుకు యుటిఎఫ్ కృషి చేస్తుందన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన బకాయిల కోసం యుటిఎఫ్ కార్యచరణ తీసుకుందని చెప్పారు. ఫిబ్రవరి 17 నుంచి కార్యక్రమాలు మొదలు పెడతామన్నారు. దీనికోసం ఫిబ్రవరి 2న విజయవాడలో ఒక సమయాత్తక సదస్సు ఏర్పాటు చేస్తున్నామన్నారు. తర్వాత ఉత్తరాంధ్ర, గోదావరి, ద్వారా ఉత్తర రాయలసీమ, దక్షిణ రాయలసీమల్లో సన్నాహక సమావేశాలు నిర్వహిస్తామన్నారు. ఒకటి నుంచి ఐదు వరకు ప్రాథమిక పాఠశాలలో ఉండాలని, అవసరమైతే ఎల్కేజీ యూకేజీలను కూడా వీటిలో నిర్వహించాలని యుటిఎఫ్ పక్షాన తీర్మానించారు. ప్రాథమిక విద్యాభ్యాసం మాతృభాషలో జరగాలని తీర్మానంలో పేర్కొన్నారు. హైస్కూల్లో రెండు మీడియంలలో బోధన కొనసాగించాలన్నారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి జి గిరిధర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం, సాంకేతిక స్పృహ పెంపొందించాలన్నారు. అనంతరం రాష్ట్రంలో 26 జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులతో జిల్లాల వారీగా విశ్లేషణ జరిపి చర్చించి పలు తీర్మానాలు ఆమోదించారు. భవిష్యత్ కార్యాచరణను, కర్తవ్యాలను రూపొందించారు. ఈ కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలు చేపట్టిన కాకినాడ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే నగేష్, టి చక్రవర్తి మాట్లాడుతూ నాలుగు రోజు అప్రతిహతంగా జరిగిన స్వర్ణోత్సవాలకి సహకరించిన ప్రజాసంఘాలకు, వివిధ శాఖల అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, ఉపాధ్యాయులందరికీ అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ.ప్రసాదరావు, చిలుకూరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక : యుటిఎఫ్ రాష్ట్ర నూతన కమిటీ ఎన్నిక బుధవారం సీనియర్ నాయకులు జి .ప్రభాకర్ వర్మ ఎన్నికల అధికారిగా ఏకగ్రీవంగా జరిగింది. రాష్ట్ర యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులుగా కే.శ్రీనివాసరావు, అధ్యక్షులుగా ఎన్.వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా కే.సురేష్ కుమార్, ఏఎన్ కుసుమకుమారి, ప్రధాన కార్యదర్శిగా కే.ఎస్.ఎస్.ప్రసాద్, కోశాధికారిగా ఆర్.మోహన్‌రావు, 15 మంది రాష్ట్ర కార్యదర్శులతో నూతన కమిటీ ఏర్పడింది. ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా టిఎస్ఎన్ఎల్ మల్లేశ్వరరావు, ఐక్య ఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకులుగా కే.సురేష్ కుమార్, ప్రచురణాల కమిటీ చైర్మన్‌గా యం.హనుమంత రావు, కుటుంబ సంక్షేమ పథకం అధ్యక్షులుగా కే.శ్రీనివాసరావు, అధ్యయన కమిటీ అధ్యక్షులుగా పి.బాబు రెడ్డితో పలు సబ్ కమిటీలు ఏర్పాటు చేశారు. నూతనంగా ఎన్నికైన రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించడానికి నూతన కార్యవర్గం కృషి చేస్తుందని పిలుపునిచ్చారు. స్వర్ణోత్సవ మహాసభలు ఘనంగా నిర్వహించిన ఉమ్మడి తూర్పుగోదావరి కార్యకర్తలను అభినందించారు. రాష్ట్ర స్థాయిలో సభ్యత్వం జనరల్ ఫండ్ అధికంగా వసూలు చేసిన శాఖలకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ సభలో పలు కొత్త పుస్తకాలను ఆవిష్కరించారు. నాలుగురోజులుగా అనేక సాంస్కృతి కార్యక్రమాలు ప్రదర్శించిన ఉపాధ్యాయ బృందాలకు బహుమతులు అందించారు. సి.పి.యస్ రద్దు, 117జీ.వో రద్దు, ప్రాథమిక పాఠశాల వ్యవస్థ 1–5 తరగతులు పునరుద్ధరణ, హైస్కూల్‌లో తెలుగు, ఇంగ్లీష్ మీడియంలు కొనసాగించాలి, ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలి, ఉపాధ్యాయులకు ప్రమోషనులు కల్పించాలి., 12వ నూతన వేతన సవరణ సంఘం నియమించాలి,

ఐ.ఆర్. (మధ్యంతర భృతి) వెంటనే చెల్లించాలి, ఖాళీ ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలి, యాప్స్ భారం తగ్గించాలి, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి, నూతన విద్యా విధానం రద్దు, కామన్ సర్వీస్ రూల్స్ సాధన, జూనియర్ లెక్చరర్స్ ప్రోమోషన్లు ఇవ్వాలి అని, మున్సిపల్ టీచర్ల, ట్రైబల్ వెల్ఫేర్ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం, ప్రతీ తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలి అని సుమారు 15 తీర్మానాలు చేశారు. ఏకగ్రీవంగా సభ ఆమోదించింది.

## దుంప పంటలపై రైతులకు శిక్షణ

**కొత్తపేట, మేజర్ న్యూస్ :** రైతులకు సాగు పంటలపై శాస్త్రవేత్తలు సూచించిన శాస్త్రసాంకేతికతను అవలంబించి సాగు చేసుకున్నట్లయితే ఖర్చు తగ్గించుకుని స్థిర ఆదాయాన్ని పొందవచ్చని వానపల్లి గ్రామ సర్పంచ్ పల్లి భీమారావు అన్నారు. కొవ్వూరు కు చెందిన డా.వైఎస్సార్ ఉద్యాన పరిశోధన విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తల బృందం మండలంలోని వానపల్లి గ్రామంలో అఖిల భారత దుంప పంటల పరిశోధన పథకంలో భాగంగా రైతులకు దుంప పంటలపై శిక్షణా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు శాస్త్రవేత్తలు మాట్లాడుతూ కంద,చేమ పంటల్లో సాగు పద్ధతులను అభివృద్ధి పరచిన రకాల గురించి,వచ్చే తెగుళ్ళు మరియు చీడ పీడల గురించి అవగాహన కల్పించారు. అరటి దుంప పంటలలో టిష్యు కల్చర్ మొక్కల ప్రాధాన్యత గురించి,వంగడాలు, సాగు పద్ధతులలో మేలకువలపై రైతులకు వివరించారు. ఉద్యాన శాఖ ద్వారా అమలు అవుతున్న వివిధ పథకాలను వివరించారు. అనంతరం కొబ్బరిలో వచ్చే తెగుళ్లపై రైతుల అడిగిన సందేహాలకు సమాధానం చెప్పారు. ఈ కార్యక్రమంలో డా.పి.లలిత కామేశ్వరి,డా.వి శివ కుమార్, డా.రవీంద్ర కుమార్,ఉప సర్పంచ్ జి.వీరేష్,మండల ఉద్యాన శాఖ అధికారి జి.కోటేశ్వరరావు,విస్తీరణ అధికారులు రాజు,సౌమ్య, సహాయకులు బి.మణికంఠ, కె.ప్రీతి, రైతులు పలువురు పాల్గొన్నారు.

## కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

**– తహసిల్దార్ సీతాపతిరావు**

**పెదపూడి, మేజర్ న్యూస్ :** సంక్రాంతి పేరిట పెదపూడి మండల పరిధిలో ఎక్కడైనా కోడి పందాలు, జూధాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని తహసిల్దార్ బి.సీతాపతి హెచ్చరించారు. బుధవారం మండల రెవిన్యూ తహసీల్దార్ కార్యాలయంలో ఎంపీడీవో నరేంద్ర రెడ్డి , ఎస్సై రామారావులతో కలిసి కోడిపందాలు నిషేధం అమలు చేయడానికి మండల తనిఖీ బృందంతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగలు సాంప్రదాయపద్ధంగా జరుపుకోవాలని, ఎటువంటి కోడిపందాలు ఇతర జూధాలు నిర్వహించరాదని హైకోర్టు ఉత్తర్వులు ఉన్నాయని,ఎవరైనా హద్దు మీరితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కోడిపందాలు, జూదాలు జరగకుండా సమర్థవంతంగా నిషేదాన్ని అమలు చేయడానికి మండలంలో తహసీల్దార్, ఎస్ ఐ, వెటర్నరీ సివిల్ సర్జన్‌తో ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు, అల్లర్లు జరగకుండా అనుమానస్పద వ్యక్తుల పై ముందస్తుగా బైండోవర్ చేయాలని ఎస్ఐ రామారావు ను తహసీల్దార్ సీతాపతి కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల కార్యదర్శులు, వీఆర్వోలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రెవిన్యూ అధికారులతో ఎడిబి రోడ్డు పనులపై కలెక్టర్ సమీక్ష



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంకు (ఏ డి బి) నిధులతో చేపట్టిన రహదారి పనులని త్వరితగతిన పూర్తి చేసే క్రమంలో ప్రభుత్వ, ప్రవేటు పరంగా సేకరణ ప్రక్రియ పై సమగ్రంగా వివరాలు అందచేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో జాయింట్ కలెక్టర్, ఆర్డీవో, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ , రెవిన్యూ అధికారులతో ఎడిబి రోడ్డు పనులపై సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం కాకినాడ – రాజానగరం వరకూ నిర్మిస్తున్న ఎ డి బి రహదారి మార్గం పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకుని రావడం పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందనీ తెలిపారు. ఆ క్రమంలో రహదారి నిర్మాణ పనులకు ఎటువంటి ఆటంకం లేకుండా చూడాలని స్పష్టం చేశారు. తూర్పు గోదావరి జిల్లాకు చెందిన ప్రాజెక్ట్ అధికారిగా జాయింట్ కలెక్టర్, భూసేకరణ అధికారిగా రాజమండ్రీ ఆర్డీవో, ఎక్జిక్యూటివ్ ఏజెన్సీగా రాష్ట్ర హైవే అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. రహదారివిస్తరణ కోసం మొత్తం 72.16 ఎకరాల భూమి సేకరణ చేపట్టాల్సి ఉంటుందన్నారు. ఇందులో 57.69 ఎకరాలు ప్రవేటు భూమి సేకరించగా, తూర్పు గోదావరి జిల్లాలో 34.11 ఎకరాలు ఎక్జిక్యూటివ్ ఏజెన్సీకి అప్పగించడం జరిగిందన్నారు.

మిగిలిన వాటికి చెంది జిల్లా పరిధిలో ఉన్న ప్రభుత్వ భూమి ఎంత, అందులో ఆక్రమిత భూముల, నిర్మాణాలు చెందిన సమగ్ర నివేదిక అంద చెయ్యాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయా అక్రమాలకు పాల్పడిన వారిని ఖాళీ చేయించే దిశలో చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, ఎక్జిక్యూటివ్ ఏజెన్సీ ఈఈ శ్రీకాంత్ ,డిఈ, రాజానగరం రంగంపేట తహసిల్దార్ లావణ్య , కే.అనసూయలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కొమర్రాజులంక బస్టాండులో గుర్తుతెలియని మృతదేహము

**రావులపాలెం, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అమలాపురం రావులపాలెం వచ్చు ఆర్ అండ్ బి రోడ్డుకు చేర్చి ఉన్న కొమర్రాజు లంక బస్టాండులో గుర్తుతెలియని సుమారు 30 నుంచి 35 సంవత్సరాల వయసు కలిగిన మగ వ్యక్తి మృతదేహం ఉన్నట్లు స్థానిక వీఆర్వో ఇచ్చిన రిపోర్టుపై రావులపాలెం పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుని వివరాలు తెలిసినవారు రావులపాలెం ఎస్‌హెచ్ఓ మరియు రావుల పాలెం స్టేషన్ ఎస్ఐకి సమాచారం తెలపగలరని వారు ఒక ప్రకటనలో తెలిపారు. మృతదేహమును గుర్తుంచుటకు కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించినట్లు తెలియజేసారు.

## ముక్కోటి ఏకాదశి ఉత్తరద్వార దర్శనాలు

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం ఐ. పోలవరం గోవిందగిరిపై తిరుమల తిరుపతి దేవస్థానంవారు నిర్మించి నిర్వహిస్తున్న శ్రీ వేంకటేశ్వరస్వామి దివ్య క్షేత్రంలో ఈనెల 10వ తేదీన శుక్రవారం (ముక్కోటి ఏకాదశి) వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులకు స్వామివారు ఉత్తరద్వార దర్శనం ఇస్తారని ఆలయ అధికారులు తెలిపారు. ఇందుకు గాను పూర్తి ఏర్పాట్లు తిరుమల తిరుపతి దేవస్థానము వారు చేస్తున్నారు. అలాగే భక్తులకు విక్రయించడానికి వీలుగా ప్రతీనెలా 2వ శనివారం ఇచ్చే తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం శుక్రవారం అందుబాటులో ఉంచడం జరుగుతుందని, పూజా కైంకర్యాలు, ధర్శన సమయాలను పట్టిక ప్రకారం జరుగుతాయని ఆలయ అధికారి నారాయణరాజు తెలిపారు. ఈ సందర్భంగా గోవిందగిరి శ్రీవారి సేవక బృందం కో–ఆర్డినేటర్ నల్లమిల్లి వేంకట రామారెడ్డి మాట్లాడుతూ భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు.

**నారాయణ గిరి పై..**

ఈనెల 10వ తేదీ శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా ద్వారకాతిరుమల దత్తత దేవాలయం అయిన రంపచోడవరం లోని నారాయణ గిరి కొండపై చైర్మన్ సుధాకర్, ఇవో త్రినాథ్‌రావు అధ్వర్యంలో ఉత్తర ద్వారదర్శనం తెల్లవారు జామున 3గంటలనుండి జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా అంగరంగ వైభవంగా స్వామివారు పుష్పాలంకరణ, విద్యుత్ దీపాలతో భక్తులకు దర్శనం ఇస్తారని ఆలయ అధికారులు తెలిపారు. ఆలయ అర్చకులు అద్దంకి వేంకటేశ్వర శర్మ ఆరోజు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు.

## విక్షిత్ భారత్ జాతీయస్థాయి పోటీలకు ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థి ఎంపిక

కాకినాడ,మేజర్‌న్యూస్ : స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల(స్వయం ప్రతిపత్తి) జాతీయ సేవా పథకం వాలంటీర్ విక్షిత్ భారత్ యంగ్ లీడర్ డైలాగ్– 2025 జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎస్ అను భార్గవి "విక్షిత్ భారత్ యంగ్ లీడర్ డైలాగ్– 2025" రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయింది. మొదటి రెండు దశలు ఆన్లైన్లో నిర్వహించగా మూడవ దశ రాష్ట్రస్థాయి పోటీలు ఇటీవల గుంటూరు నాగార్జున విశ్వవిద్యాలయంలో జరిగాయి. పది విభాగాలలో మూడు దశలలో జరిగిన ఈ పోటీలలో "భారతదేశాన్ని గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ పవర్ హౌస్‌గా మార్చడం"అనే విభాగంలో పాల్గొన్న అను భార్గవి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. న్యూఢిల్లీ భారత్ మండపంలో ఈనెల 10,11,12తేదీలలో "విక్షిత్ భారత్ యంగ్ లీడర్ డైలాగ్– 2025" పోటీలు జరగనున్నాయి. చివరి రోజు గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ సమక్షంలో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు భావిభారత రథసారథులని, అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. సేవా కార్యక్రమాలతో పాటు విద్యా సాంస్కృతిక సాంకేతిక రంగాలలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ముందు ఉండడం అభినందనీయమని అన్నారు. అను భార్గవిని అభినందించి జాతీయ స్థాయిలో చక్కని ప్రతిభ కనబరిచి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. విక్షిత్ భారత్ యంగ్ లీడర్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన ఎస్ అను భార్గవిని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సి.సత్యనారాయణ,క్యాంపస్ ఇంచార్జ్ మూర్తి, ఎన్ఎస్–ఎస్ ప్రోగ్రాం అధికారులు టి.తేజేశ్వరరావు, గౌరీ ప్రియ మరియు అధ్యాపకులు అభినందించారు.

## గ్రామ పంచాయతీలు డిజిటల్ విధానంలో పన్ను, పన్నేతర వసూళ్లు చేపట్టాలి

**– నూటికి నూరుశాతం డిజిటల్ వసూళ్లు చేపట్టాలి –కలెక్టర్ పి.ప్రశాంతి**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు ఇంటి పన్నులు, నీటి పన్నులను, ఇతర వసూళ్ళ ను డిజిటల్ విధానంలో మాత్రమే యుపిఐ ,క్యూ ఆర్ 2, పాయింట్ ఆఫ్ సేల్ మెషీన్‌ల ద్వారా వసూలు చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి బుధవారం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈమేరకు ఉత్తర్వుల్లో గతంలో తూర్పుగోదావరి జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు ఇంటి పన్నులు, నీటి పన్నులను డిజిటల్ మోడ్ ద్వారా అంటే యు పి ఐ క్యూ ఆర్ కోడ్‌లు మరియు పివోఎస్ మెషీన్‌ల ద్వారా వసూలు చేశాయని , ఇకపై ప్రతి ఒక్క పన్ను, పన్నేతర వసూళ్ల పరంగా అన్ని గ్రామ పంచాయతీ లకు డిజిటల్ విధానంలో కలెక్షన్ చేపట్టాల్సి ఉందన్నారు. ఇప్పటికే డిజిటల్ నగదు చెల్లింపు వసూళ్ళ పరంగా తగినంత అవగాహన ఉందని పేర్కొన్నారు. అందువల్ల, తూర్పుగోదావరి జిల్లాలో గ్రామ పంచాయతీ నిధుల వినియోగంలో మరింత సమర్థవంతంగా పనితీరు చూపాల్సి ఉంటుందన్నారు. జిల్లాలోని అన్ని పంచాయతీ కార్యదర్శులు ఇకపై అన్ని రకాల లావాదేవీలను పారదర్శకత తో వ్యవహరించి నిర్వహించాలని కలెక్టరు ప్రశాంతి స్పష్టం చేశారు. దీని ద్వారా నిర్దేశించబడ్డారు, భవన, భూముల క్రమబద్ధీకరణ రుసుము, ఫిష్ ట్యాంక్ లీజు రుసుము, ఇతర అన్ని రకాల పన్నులు మొదలైనవి) గ్రామ పంచాయితీ డిజిటల్ విధానంలో మాత్రమే చేయాలన్నారు. ఇకపై నూటికి నూరు శాతం డిజిటల్ విధానంలో నగదు రూపంలో వసూళ్లు ఉండాలని, ఈ ఉత్తర్వులను అతిక్రమించిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ఉత్తర్వులు తక్షణం బుధవారం నుంచి అమలులోకి వస్తాయనీ ఇన్చార్జి జిల్లా గ్రామ పంచాయితీ అధికారి ఎమ్. నాగలత తెలియ చేశారు. అందుకు అనుగుణంగా జిల్లాలోని అన్ని విస్తరణాధికారులు మరియు అన్ని డివిజనల్ పంచాయితీ అధికారులు ఈ విషయంపై దృష్టి సారించాలన్నారు. జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఉత్తర్వులను ఎటువంటి ఫిరాయింపులు లేకుండా నిశితంగా గమనిస్తూ నిర్వహించేలా చూడాలని పేర్కొన్నారు.

# గృహ నిర్మాణాల ప్రగతిపై సమీక్ష

**– ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా హౌసింగ్ పిడి సత్యనారాయణ**

**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం మండల పరిషత్ కార్యాలయంలోబుధవారం పెద్దాపురం నియోజకవర్గ స్థాయి గృహ నిర్మాణాల ప్రగతిపై సమీక్ష సమావేశం హౌసింగ్ ఇఇ కె.వి.ఆర్.గుప్తా అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్.వి.వి.సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గృహ నిర్మాణాలను త్వరితగతిన చేపట్టే విధంగా లబ్దిదారులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత హౌసింగ్ సిబ్బందిపై ఉందని తెలిపారు. అలాగే త్వరలో చేపట్టబోయే గృహ ప్రవేశాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఆ దిశగా అధికారులు కృషి చేయాలని సూచించారు. అనంతరం 2.0 లక్ష్యం పై వివరించారు. ఇఇలు కె.వి.ఆర్.గుప్తా, వై.శ్రీనివాస్‌లు పలు అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఇ సువర్ణరాజు, ఏఇలు ఒగ్గు శ్రీనివాస్, అత్తిలి ప్రసాద్, వర్క్ ఇన్‌స్పెక్టర్‌లు దుర్గా శ్రీరాములు, లక్ష్మణ్, ఈశ్వరుడు, దుర్గా సింగ్, శ్రీనివాస్, నియోజకవర్గంలోని వార్డు ఎనిమిటి సెక్రటరీలు, ఎపిఎంలు, మెప్మా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## టి.సుధారాణికి జెఎన్టీయుకె పిహెచ్‌డి

**కాకినాడ, మేజర్ న్యూస్ :** నిపుణుల బృందం సిఫార్సు మేరకు టి.సుధారాణి సిద్ధాంత వ్యాసం "మెషిన్ లెర్నింగ్ బేస్డ్ మెథడ్స్ ఫర్ ప్రొటీన్ సీక్వెన్స్ క్లాసిఫికేషన్ అండ్ స్ట్రక్చర్ ప్రిడిక్షన్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది.

ఈమెకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ (సిఎస్ఈ) విభాగంలో లభించినది. టి.సుధారాణి తన సిద్ధాంత వ్యాసాన్ని కాకినాడలోని జెఎన్‌టియుకె కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ (పిజి) & సిఎస్ఈ విభాగం ప్రొఫెసర్ డా.డి.హరిత మరియు ఏలూరులోని సర్ సిఆర్ రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సిఎస్ఈ విభాగం ప్రొఫెసర్ డా. ఏ.ఏసుబాబు ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

## ఎస్.బి.జి.తిలక్ బాబుకి జెఎన్టీయుకె పిహెచ్‌డి

**కాకినాడ, మేజర్‌న్యూస్ :** నిపుణుల బృందం సిఫార్సు మేరకు ఎస్.బి.జి.తిలక్ బాబు సిద్ధాంత వ్యాసం "డెవలప్‌మెంట్ అండ్ పెర్ఫార్మెన్స్ ఎవాల్యుయేషన్ ఆఫ్ ఇమేజ్ ఫోరెన్సిక్ ఆల్గోరిథమ్స్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసిఈ) విభాగంలో లభించినది. ఎస్.బి.జి.తిలక్ బాబు తన సిద్ధాంత వ్యాసాన్ని నరసారావుపేటలోని జెఎన్‌టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ నరసారావుపేట (యుసిఇఎన్) ప్రిన్సిపాల్ & ఈసిఈ విభాగం ప్రొఫెసర్ డా.సిహెచ్.శ్రీనివాసరావు ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

# కోడి పందాలకు ఏర్పాట్లు ముమ్మరం

రావులపాలెం, మేజర్‌న్యూస్ : సంక్రాంతి పేరు చెబితే గుర్తుకు వచ్చేది కోడిపందాలు. ఇవి ఆచార సంస్కృతి సంప్రదాయాల్లో భాగంగా పూర్వం నుండి పందాలు నిర్వహించడం ఆనవాయితీ. ఐతే మొదట్లో ఈ పందాలు డింకీ పందాలు అనేవారు. అంటే కోడిపుంజులు కత్తులు కట్టకుండా పందాలు నిర్వహించేవారు. నెగ్గిన వారు ఓడిన పుంజును తీసుకోవడమే డింకీ పందెం. కానీ ఇవి నేడు ఆచారం కాస్త జూదంగా తయారయ్యి కోట్లరూపాయిలు చేతులుమారె విధంగా తయారయ్యాయి.

ఈ పందాల్లో సినిమా థియేటర్‌లలో క్లాస్‌ల మాదిరిగా చిన్న, మధ్య, భారీ అనే రీతిలో పందాలు నిర్వహించడం,ఆ పందాలు నిర్వహించుకోవడానికి ఇక్కడ నాయకులు ఎవరో ఒకరికి ఇవ్వడం అతడు ఆ నాయకులకు ఇంతఅని ముట్టజెప్పడం, అలాగే నిర్వాహకుడు డిపార్ట్మెంట్‌లకు డబ్బుతోపాటు కోసాలు ఇవ్వడం అన్ని అతను చూసుకోవడం జరుగుతుంది. ఇలా పందాలు నిర్వహణలో పందానికి పెట్టిన డబ్బులో ఇరవైశాతంగా నిర్వాహకులు తీసుకోవడం జరుగుతుంది. అలాగే పందాలు నిర్వహించే ప్రాంతంలో బెట్ట్ షాప్‌లు, స్నాక్స్ స్టాల్‌లు రోజుకింత అని చెల్లించాలి నిర్వాహకులకు. అన్నిటికన్నా ముఖ్యమైనది గుండాట. అతి లాభమైన అట. ఇది ఒక్కొక్క బరిలో కనీసం మూడు లక్షలు నుండి ఆపై ఎంతైనా ఇచ్చి బోర్డు ఆడుకోవడానికి ముందుగానే ఒప్పదం చేసుకుని, అవి అడ్వాన్స్‌ల రూపంలో వసులు చేసి నాయకులకు, డిపార్ట్మెంట్‌లకు ముందుగానే ముట్టజెప్పి, మౌఖిక ఆదేశాలు తెచ్చుకోవడం కూడా జరిగిపోయిన తరువాత వారు ఎంచుకున్న స్థలంలో ఏర్పాట్లు ముమ్మరం చేసుకుంటారు. ఆ ఏర్పాట్లే ఈ ఏర్పాట్లు అని తెలుస్తుంది. ఈ పందాలు ఎంత మంది జీవితాలతో ఆడుకుం టాయో కాలమే నిర్ణయిస్తుంది.

## కాకినాడ జిల్లా వైఎస్ఆర్సిపి ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులుగా చెక్క చక్రవర్తి నియమకం

**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా వైఎస్ఆర్సిపి ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులుగా చెక్క చక్రవర్తిని నియమిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తరాలను జారీ చేసింది. పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి వైసీపీ అనుబంధ విభాగాల జిల్లా అధ్యక్షులను నియమిస్తూ విడుదల చేసిన జాబితాలో కాకినాడలో మత్స్యకార సామాజికవర్గానికి చెందిన చెక్క చక్రవర్తిని వైసిపి ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ ఉత్తరాలను జారీ చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ నగర ఉపాధ్యక్షులుగా ఉన్న చెక్క చక్రవర్తిని ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులుగా నియమించడం పట్ల వైసిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైసిపిట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన చెక్క చక్రవర్తి బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి, వైసిపి కాకినాడ జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి కురసాల కన్నబాబు ఆశీస్సులతో వైసీపీ పార్టీలో తనకు సముచిత స్థానం లభించింది అన్నారు. తనపై నమ్మకంతో ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులుగా నియమించిన పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. కార్మికుల శ్రేయస్సు కోసం వారి సమస్యలపై నిరంతరం పోరాటం జరుగుతుందని వైసిపి ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చెక్క చక్రవర్తి పేర్కొన్నారు.

## కోడిపందాలు ఆడితే కఠిన చర్యలు తప్పవు

**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** కిర్లంపూడి మండలంలోని గోనాడ, తామరాడ, కృష్ణ వరం ,వేలంక, గెద్దనా పల్లి, కిర్లంపూడి, భూపాలపట్నం, ఎస్ తిమ్మాపురం గ్రామాల్లో జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్‌కె శ్రీనివాస్ కిర్లంపూడి మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ శ్రీ జె. చిరంజీవి వీఆర్వోలు ఇస్మాయిల్, ఆదినారాయణ వెటర్నరీ అసిస్టెంట్ కృష్ణ సునీల్‌గ కిర్లంపూడి పోలీస్ సిబ్బంది ప్రసాద్, సుబ్బిరెడ్డి పై గ్రామాలలో విస్తృతంగా పర్యటించి కోడిపందాలు జూధములు జరిగే అనుమానిత ప్రాంతాలను చెక్ చేయడం జరి గింది. గ్రామ పంచాయతీ సిబ్బంది ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కె శ్రీనివాస్ తెలియజేశారు.

## రాష్ట్ర విద్యా వైజ్ఞానిక ప్రదర్శన 2024-25లో కాకినాడ జిల్లా విజయకేతనం

**కాకినాడ, మేజర్ న్యూస్ :** విజయవాడ మురళి రిసార్ట్స్‌లో 7, 8వ తేదీల్లో నిర్వహించిన రాష్ట్ర విద్యా వైజ్ఞానిక ప్రదర్శన 2024-25లో కాకినాడ జిల్లా విజయకేతనం ఎగురవేసింది. వ్యక్తిగత విభాగంలో రెండు స్థానాలు, టీచర్ విభాగంలో ఒక స్థానంలో ప్రథమ స్థానంలో నిలిచి పుదుచ్చేరిలో 20 నుంచి 24 జనవరిలో నిర్వహించబోతున్న దక్షిణ భారతదేశ విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొనబోతున్నారు. బెండపూడి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థి బలరామ శివ తయారుచేసిన సూర్యుని అనుసరించే సోలార్ పలకల ప్రాజెక్టు వ్యక్తిగత విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ ప్రాజెక్టుకు కే.సత్యశ్రీ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు గైడ్ టీచర్‌గా వ్యవహరించారు. ధర్మవరం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి సాయిబాబు తయారుచేసిన మల్టీపర్పస్ మిషన్ ప్రాజెక్టు వ్యక్తిగత విభాగంలో నిలిచి బహుమతి సాధించింది. దీనికి ఆకుల శివకుమార్ గైడ్ టీచర్‌గా వ్యవహరించారు.టీచర్ ఎగ్జిబిట్ విభాగంలో గణిత అవధాని రవిశంకర్ తయారుచేసిన ఆల్రౌండర్ 90 డిగ్రీస్ ప్రాజెక్టు దక్షిణ భారత విద్యా వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైంది. మొత్తం రెండు విభాగాల్లో మూడు స్థానాలు కైవసం చేసుకుని కాకినాడ జిలా జయకేతనం ఎగరవేసిందని జిల్లా సైన్స్ అధికారి ఎం.శ్రీనివాస్ వినిల్ తెలియజేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి పిల్లి రమేష్, కాకినాడ జిల్లా ఏపీసి సమగ్ర శిక్ష వేణుగోపాల్ విద్యార్థులను, ఉపాధ్యాయులను ప్రశంసించారు. ఈ నెల 20వ తారీకు నుండి 24వ తారీకు వరకు పుదుచ్చేరిలో జరిగే దక్షిణ భారత విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో కూడా అత్యుత్తమ ప్రతిభను కనబరిచాలని జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్ వినిల్ ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో నిష్ణాతులైన రిసోర్స్ పర్సనల్‌చే శిక్షణ ఇప్పించుటకు ఏర్పాట్లు చేశామని, ప్రాజెక్టులను మరింత మెరుగుపరుచుకుని దక్షిణ భారతదేశ విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని అక్కడ కూడా జయకేతనం ఎగరవేయాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## కానూరు హైస్కూల్లో సామాజిక తనిఖీ

**పెరవలి, మేజర్ న్యూస్ :** కానూరు శ్రీ అక్కిన చంద్రయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జనవరి 7 ,8 తేదీలలో సామాజిక తనిఖీ గ్రామ సభ జరిగినది. రాష్ట్ర కమిటీ వారు పాఠశాలను సందర్శించి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకము, మరుగు దొడ్లు, పిల్లల నడవడి, కిచెన్ గార్డెన్, ఉపాధ్యాయుల నడవడి, పాఠశాల నిధులు మొదలగు విషయాలపై తనిఖీ నిర్వహించి గ్రామ సభలో రాష్ట్ర బృందం వారుతనిఖీ వివరాలను తల్లిదండ్రుల,గ్రామ పెద్దల సమక్షంలో తెలియజేసియున్నారు. భోజన ఏజెన్సీ వారికి, ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులకు తగు సూచనలు ఇచ్చి ఉన్నారు.ఈ కార్యక్రమములో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయిని షేక్ సున్నీసా, గ్రామ సర్పంచ్ భావన మధు పూర్ణ చందు, గ్రామ ఉపసర్పంచ్ అనపర్తి నరసింహమూర్తి, పాఠశాల తల్లి దండ్రుల కమిటీ వైస్ చైర్మన్ నరమామిడి లక్ష్మీ, పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమములో పాల్గొనడం జరిగింది.

## పెరవలి, ఉండ్రాజవరం మండలాల్లో డ్రోన్ల ద్వారా జీవామృతం పిచికారి

**- ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ కార్యక్రమం**

**పెరవలి, మేజర్ న్యూస్ :** ఉండ్రాజవరం మండలాల్లో డ్రోన్ ల ద్వారా జీవరామృతాన్ని పిచికారి చేసి ప్రకృతి వ్యవసాయం పై రైతుల ఆసక్తి కలిగేలా చేసే కార్యక్రమాలు జరుగుతున్నాయి దీనిలో భాగంగా ఉండ్రాజవరం మండలం తాటిపర్రు ఉండ్రాజవరం గ్రామాలలో ప్రకృతి వ్యవసాయం బలోపేతం చేయడానికి జనవరి 8వ తేదీ బుధవారం రైతులకు జీవామృతాన్ని తయారీ, కోకో పంటలు సంబంధించియాజమాన్య పద్ధతులను ప్రకృతి వ్యవసాయ విస్తరణ కొరకు రైతులతో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులతో మమేకమై ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేయడం వల్ల మార్కెటింగ్ విధానాన్ని కల్పిస్తామని పూర్తిస్థాయిగా ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించాలని తెలియజేశారు. అదే విధంగా ఉండ్రాజవరం, పెరవలి మండలాల్లో సుమారు 5 ఎకరాలలో మొదటి విడతలు డ్రోన్ సహాయంతో ప్రకృతి వ్యవసాయ కషాయాలను ద్రావణాలను పిచికారీ చేయడం ద్వారా ఊరిలో వచ్చే కాండం తొలిచే పురుగులు రెక్కల పురుగులు రసం పిచ్చే పురుగులు వాటి గుడ్లనునివారించడానికి ఈ కషాయాలు ఎంతగానో ఉపయోగపడతాయని రైతులకు వివరించారు సుమారు 250 ఎకరాల కోకో పంట విస్తీర్ణాన్ని ప్రకృతి వ్యవసాయం వైపు మళ్ళించడానికి రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రణాళిక చేస్తున్నాను అని చెప్పారు అదేవిధంగామురిఫలంలో జీవామృతం ఘనజీవామృతం పరుగులు తెగులు నివారణ కొరకు వేప గింజల ఇంగువ కషాయాన్ని స్ప్రే చేయడం వల్ల చాలా ఫలితం ఉంటుందని జిల్లా ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ రామకృష్ణ వివరించారు. ఈ కార్యక్రమంలో అక్కిన కాశి, మోడల్ మేకర్ పురుషోత్తం మాట్లాడుతూ ఏటీఎం ద్వారా వివిధ కూరగాయల పంపిణీ పెంపకం ద్వారా అధికదాయాన్ని పొందవచ్చు అని ప్రతి రైతుల చేత సేంద్రియ వ్యవసాయాన్ని అమలు పరచడానికి మరిన్ని పద్ధతులను ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ద్వారా బలోపేతం చేస్తున్న వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎస్సిఆర్పి లు ఇందిర,ఉమామహేశ్వరి, మౌనిక మొదలైన సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## మల్లిశాలలో సంక్రాంతి సంబరాలు..

**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి పూర్ణిమ ఆధ్వర్యంలో మల్లిశాల అంగన్వాడీ కేంద్రము నందు సంక్రాంతి లక్ష్మికి స్వాగతం పలుకుతూ జ్యోతి ప్రజ్వలన చేసారు, కొత్త కుండలో పాలు పొంగించి, భోగి మంట వేసి పిల్లలతో భోగి దండలు వేయించి ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి పూర్ణిమ,,గ్రామ సర్పంచ్ సర్వసిద్ధి నూకరత్నం సంక్రాంతి సంబరాలకుశ్రీకారం చుట్టారు.అంగన్వాడీ పిల్లలకు ప్రతీ పండుగ ప్రాముఖ్యత ను వ్యత్యాసాలను వారు గమనిస్తూ అన్ని పండుగలను వాళ్ళకు పరిచయం చేయడం ముఖ్య ఉద్దేశ్యం అంటూ గ్రామ పెద్దలకు, తల్లులకు జగ్గంపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి పూర్ణిమ అన్నారు. రంగవల్లుల మధ్య తీర్చి దిద్దిన గొబ్బెమ్మల మధ్య పిల్లలతో కోలాటం ఆడించారు.

చిన్నారులకు భోగి పండ్లు వేయించారు. సోదమ్మ చే సోది చెప్పించారు.పిల్లలచే భరత మాత,,హరిదాసు సంకీర్తనలతో, గోమాత ను పూజించి ,శ్రీకృష్ణుడు, గోపికలతో నృత్యాలు చేయించి, రైతు బి ఎద్దుల బండి ప్రాముఖ్యత ను తెలియజేస్తూ ,పిల్లలతో కోడిపందాలు ఆడించారు .మిలట్రీ, పోలీసు వేషాలతో కన్నుల పండుగగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి పూర్ణిమ, గ్రామ సర్పంచ్ సర్వసిద్ధి నూకరత్నం, సర్వసిద్ధి లక్ష్మణ రావు, రాజపూడి సెక్టార్ సూపర్ వైజర్ అమ్మాజీ,పైడిపాల వెంకట సూర్యనారాయణ, ముత్తా రాజబాబు, పైడిపాల వెంకట సత్య నారాయణ ,తొగర ఏసు తదితర గ్రామ పెద్దలు,సచివాలయం సిబ్బంది, మహిళా పోలీసులు, స్కూల్ సిబ్బంది, హెల్త్ సిబ్బంది, తల్లులు, అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్స్,పిల్లలు పాల్గొన్నారు.

## బాధితులకు పరిహారం అందించే కేసుల్లో సుప్రీం కోర్టు వారి ఆదేశాలను అనుసరించాలి

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** బుధవారం తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నందుజిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. ప్రకాష్ బాబు జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. హిట్ అండ్ రన్ యాక్సిడెంట్ కేసుల్లో బాధితులకు పరిహారం అందించే విషయంలో గౌరవ సుప్రీం కోర్టు వారి ఆదేశాలను అనుసరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత పేర్కొన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి అధ్యక్షతలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన రెవెన్యూ అధికారులు మరియు పోలీసు అధికారులు ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారని ఆమె తెలిపారు. "మోటారు వాహనాల చట్టం, 1988" మరియు "హిట్ అండ్ రన్ మోటార్ యాక్సిడెంట్స్ స్కీమ్, 2022" నిబంధనలను అనుసరిస్తూ బాధితులకు పరిహారం అందించేందుకు ఈ కమిటీలో ప్రతి ఒక్కరూ వారి సహకారాన్ని అందించాలని గంధం సునీత అన్నారు. ఈ సదస్సులో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని ఆర్.డి.ఒ లు, రంపచోడవరం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, రాజమహేంద్రవరం ట్రాఫిక్ డి.ఎస్.పి తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో మారుమూల పాఠశాలలకు కార్పెట్లు పంపిణీ

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలోని మారేడుమిల్లి, వై.మండలం మండలాల పరిధిలోని మారుమూల గిరిజన గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు చలికాలంలో క్రింద కూర్చున్నప్పుడు బాలబాలికలకు చలి వేయకుండా కార్పెట్లు సరఫరా చేయడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం తెలిపారు. రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం వద్ద బుధవారం వై.రామవరం మండలం, మారేడుమిల్లి మండలం ఎగువ ప్రాంతంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు, జిపిఎస్ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులు స్కూలుకు వచ్చి క్రింద కూర్చున్నప్పుడు చలికి తట్టుకునే విధంగా కార్పెట్స్ గ్రామ సచివాలయాలకు సంబంధించిన వెల్ఫేర్ అసిస్టెంట్లకు, మండల విద్యాశాఖ అధికారులకు, ఎంపీడీవోలకు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ కార్పెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ మారేడుమిల్లి, వై రామవరం మండలం పరిధిలో మారుమూల ప్రాంతాలలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు చలికాలంలో బాలబాలికలు స్కూల్స్‌లో కింద కూర్చున్నప్పుడు చలికి తట్టుకునే విధంగా ప్రాథమిక పాఠశాలలను గుర్తించి కార్పెట్స్ అందజేసారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ కె.ఆర్.కల్పశ్రీ ఆధ్వర్యంలో ఐటీడీఏ, ఐడిఎఫ్‌సి తుని బ్యాంకు ఆధ్వర్యంలో ప్రస్తుతం 80 మీటర్లు పొడవు ఉన్న ఆరు బండిల్స్ సంబంధిత అధికారులకు అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్ప శ్రీ మాట్లాడుతూ వై.రామవరం మండలం, మారేడుమిల్లి మండలంలోని మారుమూల ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పాఠశాలలకు వచ్చినప్పుడు చలి చాలా ఎక్కువగా ఉంటుందని స్వయంగా తాను పరిశీలించడం జరిగిందన్నారు. అదేవిధంగా పాఠశాలల్లో బాలబాలికలు కింద కూర్చున్నప్పుడు చలి వేయకుండా కార్పెట్స్ ఏర్పాటు కొరకు ప్రాజెక్ట్ అధికారి దృష్టికి తీసుకురావడం జరిగిందని, వెంటనే ప్రాజెక్ట్ అధికారి స్పందించి కార్పెట్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ముత్యాలరావు, వై.వెంకటరమణ, ఎంపీడీవో కె.బాపన్న దొర, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ ఇంజనీర్ నాగరాజు, ఐడిఎఫ్‌సి ఫస్ట్ తుని బ్యాంక్ మేనేజర్ ఎస్.ఎస్.ఎన్.మూర్తి, సహాయకులు ఎ.కాజా, అఖిల్ రెడ్డి, వై.రామవరం, మారేడుమిల్లి మండలాలకు సంబంధించిన గ్రామ సచివాలయాల వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## మహారాణి కళాశాలలో గ్రామీణ క్రీడా ఉత్సవములు

**- ప్రారంభించనున్న డిఎస్‌పి డి.శ్రీహరిరాజు**

**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు పెద్దాపురం డిఎస్‌పి డి.శ్రీహరిరాజు సూచనల మేరకు పెద్దాపురం మహారాణి కళాశాలలో గ్రామీణ క్రీడా ఉత్సవములు 9, 10 తేదిలలో రెండు రోజుల పాటు ఉదయం 10 గంటలకు నిర్వహించబడునని పెద్దాపురం ఎస్సై వి.మౌనిక తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ క్రీడా ఉత్సవములు డిఎస్‌పి డి.శ్రీహరిరాజు ప్రారంభించనున్నారని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో కబడ్డి, వాలీబాల్, వంటి క్రీడలు నిర్వహించబడునని, ఆశక్తి గల క్రీడాకారులు పాల్గొనవలసినదిగా ఆమె సూచించారు. మరిన్ని వివరాలకు సిఐ 9440904844, ఎస్సై 9440904846, 9347211692, నెంబర్లకు సంప్రదించాలని ఆమె సూచించారు.

## భూముల పరాయీకరణ (అలీనేషన్) సంబంధించి అనుమతులు మంజూరు కోసం ప్రత్యేక దృష్టి పెట్టాలి

**- అధికారులను ఆదేశించిన కలెక్టర్**

**రాజమహేంద్రవరం,మేజర్ న్యూస్ :** వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి విషయంలో ఆయా శాఖల ఉన్నతాధికారులు ద్వారా భూముల పరాయీకరణ (అలీనేషన్) సంబందించి అనుమతులు మంజూరు కోసం ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల పరాయికరణ భూముల, పి వి జి టి గ్రూప్స్, భూపతిపాలెం , పిఎం జన్మన్ గృహాలు అంశాలపై సమన్వయ శాఖల అధికారులతో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లాలో సంక్షేమ, ఏపి ట్రాన్సకో, ఎయిర్ పోర్టు, టూరిజం, క్రీడలు , జాతీయ రహదారులు, మార్కెటింగ్, పశు సంవర్ధక, విద్య, ఆరోగ్య తదితర శాఖలకు చెందిన 54 భూ సంబంధ అలీనేషన్ ప్రక్రియ పై శాఖాధికారులు దృష్టికి తీసుకుని వెళ్లడం, తగిన అనుమతులు పొందాల్సి ఉంటుందన్నారు. ఆయా భూముల పరాయీకరణకి చెంది ఆర్డీవోలు మూ జారీ చెయ్యాల్సిన అనుమతులు మార్గదర్శకాలను అనుసరించి మంజూరు చేయాలని స్పష్టం చేశారు.జిల్లాలో ముఖ్యంగా బలహీన గిరిజన సమూహాలు చెందిన 99 కుటుంబాలకు చెందిన 399 మందికి తగిన గుర్తింపు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. ఇప్పటికే ఈ విషయమై విచారణ చేపట్టాలని, నివేదికలు ఆధారంగా వారికీ ప్రభుత్వ పరంగా చేయూత నివ్వడం పై దృష్టి పెట్టాలని ఆర్డీఓలు, హౌసింగ్ , రెవిన్యూ, ఐ సి డి ఎస్, డీ ఈ వో, డిఆర్‌డిఎ, బ్యాంకర్ల లని ఆదేశించారు. ఇతర ప్రభుత్వ శాఖల అధ్వర్యంలో వారికీ అందవలసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు అమలు చేయాలని పేర్కొన్నారు. ఆధార్ సంఖ్య, రేషన్ కార్డు, గృహాలు లేని వారికి ఇళ్లు, స్థలం ఉన్నవారికి ఇళ్ళ నిర్మాణం కోసం గృహ నిర్మాణ మంజూరు, స్వయం జీవనోపాధి కల్పించడం, వారి పిల్లలు విద్యా అభ్యసించెలా ఆయా కుటుంబాల్లో అవగాహనా కార్యక్రమాలు చేపట్టలని సూచించారు. భూపాలపట్నం భూ సేకరణ ప్రక్రియ పై సమగ్రంగా వివరాలు అందచేయాలని కలెక్టరు ఆదేశించారు.ఈ సమావేశాల్లో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, ఆర్డీవోలు ఆర్ కృష్ణ నాయక్, రాణి సుస్మిత, కే ఆర్ సి సి ఎస్డిసీ / ఇన్చార్జి జిల్లా హౌసింగ్ అధికారి డి. భాస్కర్ రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె ఎన్ జ్యోతి,

**Kakinada Municipal Corporation**

**'e' Procurement Notification**

**Roc. No. 32878/2024/E3,** **Dt : 08-01-2025**

Tenders invited through ap e procurement platform for 08 works with an estimated contract value of **Rs.49,53,294/-** from the eligible contractors in the following manner.

**Eight Works for an amount of Rs.49,53,294/-**

Last date and time for downloading bid documents : 16.01.2025 upto 10:00 AM

Last date and time for submission of bids : 16.01.2025 upto 10:30 AM

Tender inviting Authority :

**Commissioner, Municipal Corporation, Kakinada.**

Mail : kkd_mplcorp@yahoo.com

Call Centre Phone : 0884-2357722

Further details can be seen at 'e' procurement market place @www.apeprocurement.gov.in

Yours faithfully,

Sd/- **Bhawna, I.A.S.,**

**Commissioner,**

**Municipal Corporation, Kakinada**

# పెద్దాపురం నియోజకవర్గంలో 2,15,081 మంది ఓటర్లు

– ఆర్డీఓ కె.శ్రీరమణి

**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం నియోజకవర్గంలో ఎన్నికల ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ 2025లో భాగంగా 2024, అక్టోబర్ 29న ముసాయిదా జాబితా ప్రచురించిన తదుపరి అదే రోజు నుంచి నవంబర్ 28 వరకు అభ్యంతరాల స్వీకరణ, నమోదులు, చేర్పులు, మార్పులు, బదిలీలు తొలగింపునకు ధరఖాస్తులు స్వీకరించి, వీటిపై విచారణ అనంతరం తుది జాబితా ప్రకటించినట్లు పెద్దాపురం ఆర్డీఓ కె.శ్రీరమణి తెలిపారు. వీటిలో పెద్దాపురం నియోజకవర్గ పరిధిలో 201 పోలింగ్ కేంద్రాలకు గాను 2,15,081 మంది ఓటర్లు కలరని, వీరిలో పురుషులు 1,05,716, స్త్రీలు 1,09,352, ఇతరులు 13 మంది ఓటర్లుగా నమోదైయున్నారని ఆర్డీఓ శ్రీరమణి తెలిపారు.

## మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడుకు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్, ఎస్పి

- జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, ఎస్పి డీ నరసింహ కిషోర్‌లు స్వాగతం
- బుధవారం ఉదయం రాజమండ్రి విమానాశ్రయానికి చేరుకున్న మాజీ ఉప రాష్ట్రపతికి స్వాగతం

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** గోదావరీ గ్లోబల్ విశ్వ విద్యాలయంలో జరుగుతున్న రెండవ తెలుగు మహాసభలు కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన మాజీ ఉప రాష్ట్రపతి ఎమ్.వెంకయ్య నాయుడు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, ఎస్పి డీ నరసింహ కిషోర్‌లు స్వాగతం పలకడం జరిగింది. విమానాశ్రయంలో స్వాగతం పలికిన వారిలో ఎయిర్ పోర్టు డైరెక్టర్ జ్ఞానేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధికి అందరు సహకరించాలి

– మారేడుమిల్లి ఎంపీపీ లలిత కుమారి

**రంపచోడవరం మేజర్ న్యూస్ :** అందరి సహకారంతో మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని మారేడుమిల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు లలిత కుమారి పిలుపునిచ్చారు. మారేడుమిల్లి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ లలిత కుమారి అధ్యక్షతన మండలం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఎంపీపీ లలిత కుమారి మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాధ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు పారదర్శికంగా అమలు అవుతున్నాయన్నారు. ఎన్టీఆర్ భరోసా, సామాజిక భద్రత పింఛను పెంపు, దీపం పథకం ద్వారా మహిళలకు ఉచిత గ్యాస్ బండలు ఇవ్వడం, జల జీవన్ మిషన్ ద్వారా ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు, గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ, ట్రైబల్ వెల్ఫేర్ ద్వారా గిరిజన ప్రాంతాలలో రోడ్లు తదితర అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ప్రగతి నివేదికను సమావేశానికి వివరించారు. ఉపాధిహామీ పథకం ద్వారా వేతనదారులు రూ.290లు రోజువారీ వేతనం అందుకుంటున్నారన్నారు. ఉపాధిహామీ పథకం, గృహనిర్మాణ, రూరల్ వాటర్ సరఫరా, విద్యాశాఖ అధికారులు తమ శాఖల ప్రగతిపై దృష్టి సారించి మండల అభివృద్ధికి సహకరించాలన్నారు. ఏ ఎస్ ఆర్ జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాలు మేరకు మారేడుమిల్లి మండలాన్ని ప్లాస్టిక్ రహిత మండలంగా తీర్చిదిద్దాలని, పారిశుధ్య నిర్వాహణ సక్రమంగా జరిగేలా పంచాయతీ కార్యదర్శులు

చర్యలు తీసుకోవాలన్నారు. ఈసందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ అక్రమణలకు గురైన మారేడుమిల్లి ప్రధాన కూడలిని సరిచేయాలని, అలాగే అక్రమణదారులపై నిబంధనలు మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. పర్యాటకులకు కేంద్ర భిందువుగా ఉన్న మారేడుమిల్లిలో అక్రమ రిసార్ట్స్ పుట్టగొడుగులలా వెలిసాయని వాటిపై చర్యలు తీసుకోవాలని సభలో సభ్యులు కోరారు. విద్యాభివృద్ధిలో భాగంగా రానున్న పదో తరగతి పరీక్షలలో ప్రభుత్వ పాఠశాలలో చదివి మొదటి ర్యాంకు మార్కులు సాధించే విద్యార్థికి మండల సాధారణ నిధుల నుండి రూ 5,000లు నగదు పారితోషికం ఇవ్వడానికి సమావేశం తీర్మానించగా, మండల సంక్షేమం, అభివృద్ధి దృష్టిలో ఉంచుకొని పలు తీర్మానలు చేసారు. ముందస్తు అనుమతి లేకుండా సమావేశానికి గైర్హాజరు అయిన అధికారులపై కలెక్టరు, శాఖాధిపతులుకు ఫిర్యాదు చెయ్యాలని సభ్యులు కోరారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ గొర్లె బాలాజీ బాబు, ప్రత్యేక అధికారి చైతన్య, ఉపాధ్యక్షులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

**పంచాయతీ కార్యదర్శి అనుచిత ప్రవర్తన..** మారేడుమిల్లి మండల సమావేశంలో జిఎం వలస పంచాయతీ కార్యదర్శి కృష్ణ ప్రసాద్ అనుచిత ప్రవర్తన తీవ్ర అభ్యంతరంగా ఉందని సభ్యులు, అధికారులు పేర్కొన్నారు. పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం మండల ప్రజా పరిషత్ సాధారణ సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు మాత్రమే చర్చలో పాల్గొని వారి ప్రాదేశిక ప్రాంతానికి సంభందించిన సమస్యలు సభ ద్వారా అధికారుల దృష్టికి తేవడం పరిపాటి కాగా కొన్ని సందర్భాలలో సభ్యులు అధికారులను ప్రశ్నించడం అనవాయితీ. అయితే జిఎం వలస పంచాయతీ కార్యదర్శి కృష్ణ ప్రసాద్ తాను ప్రభుత్వ ఉద్యోగని మరిచి సమీక్ష సమావేశంలో వ్యవసాయ అధికారిని ప్రశ్నించగా ఎంపీడీఓ వారించి కూర్చోమని ఆదేశించారు. అనంతరం విద్యాశాఖ సమీక్షలో మండల విద్యాశాఖ అధికారిని ప్రశ్నిస్తూ గ్రామాల్లో డ్రాప్ ఔట్స్ ఉన్నారని విద్యాశాఖ పట్టించుకోవడం లేదని అనుచితంగా ప్రవర్తించడంతో ఎంపీడీఓ శ్రీనివాస విశ్వనాధ్ ఆగ్రహం వ్యక్తం చేసారు. అనంతరం వివరణ కోరుతూ కార్యదర్శి కృష్ణ ప్రసాద్‌కు తాఖీదు జారీ చేసారు.

## అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి బుధవారం రాజమండ్రికి చెందిన కోడూరి రంగారావు, సుబ్బలక్ష్మి దంపతులు రూ.లక్ష విరాళాన్ని అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు స్వామివారి చిత్రపటం అందించారు.

## గుడిలో తాచుపాము హల్‌చల్

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : మండలంలోని ర్యాలి గ్రామంలో శివకేశవాలయాల మధ్యలో ఉన్న శ్రీ కాశీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర పుత్ర శక్తిగణపతి ఆలయంలో గత రెండు రోజులుగా రెండు విష్ణుపాదాలు ఉన్న గోధుమ త్రాచు తిష్ట వేసి హాల్‌చల్ చేసింది. రెండురోజుల అయినా ఆలయం నుండి త్రాచుపాము వెళ్ళకపోవడంతో ఆలయ కమిటీ రాజమండ్రికి చెందిన ప్రముఖ స్నేక్ కాచర్ మాధవ్‌కు తెలియజేయగా వచ్చి సుమారు రెండు గంటలు ప్రయత్నించి మంగళవారం రాత్రి 11 గంటలకు చాకచక్యంగా పట్టుకుని అటవీ ప్రాంతంలో విడిచిపెట్టారని ఆలయ కమిటీ చైర్మెన్ చింతా సూర్యచంద్రరావు తెలిపారు.

## పవన్ కళ్యాణ్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఈ నెల 10వ తేదీన పిఠాపురం నియోజకవర్గంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటన సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లను బుధవారం కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పరిశీలించారు. ముందుగా ఆయన పవన్ కళ్యాణ్ పర్యటన రూట్ మ్యాప్‌ను పరిశీలించారు, అనంతరం స్థానిక జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి పిఠాపురం పట్టణంలో ఓల్డ్ బస్టాండ్ మున్సిపల్ హైస్కూల్‌లో పవన్ కళ్యాణ్ పాల్గొనే బహిరంగ సభ ప్రదేశాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. పిఠాపురం మండలం కుమారపురం, పిఠాపురం పట్టణంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొనే కార్యక్రమాల్లో ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, కుడా చైర్మన్ తుమ్మల బాబు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీస్తును బోధనలు అనుసరణీయం - జి.వి. సుందర్

**రావులపాలెం, మేజర్ న్యూస్ :** శాంతి ప్రేమ కరుణ దయ అనే సిద్ధాంతం ఈ రోజు ప్రపంచ వ్యాప్తంగా ఉంది అంటే అది యేసు క్రీస్తు అనుసరించిన మార్గమే అని ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్న జి.వి.హర్షకుమార్ తనయుడు జి.వి.సుందర్ పేర్కొన్నారు. మంగళవారం రాత్రి మండల పరిధిలోని లక్ష్మి పోలవరం గ్రామంలో యూవైసిఎఫ్ యూత్ క్రిస్టమస్ కార్యక్రమానికి ముఖ్యతిథిగా హాజరయ్యారు. ఈయన మాట్లాడుతూ మానవుని కొరకు దేవుడు తన్ను తాను తగ్గించుకొనే భూమి మీదకు మనుస్యుని రూపేణా బాలునిగా జన్మించిన రోజు క్రిస్టమస్ అని అది ఈరోజు ఇంత ఘనంగా జరగడం చాల సంతోషం అని సుందర్ అన్నారు. సాక్షాత్తు దేవుడే తన్ను తాను రిక్తునిగా చేసుకుని భూమి మీదకు మానవ రూపేణా జన్మించిన రోజు క్రిస్టమస్ పండుగా ఏర్పడిందని, అయన బైబిల్‌ను అనుసరించి ప్రతిఒక్కరు శాంతి కరుణ, ఇతరుల పట్ల ప్రేమ, దయ, జాలి కలిగి నడుచుకోవాలని, అలాగే బైబిల్ నందు వాక్యాలు చెప్పి క్రీస్తును పోలి మీరు నడుచుకోవాలని భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. తదుపరి పాస్టర్ మనోహర్ యూత్ సభ్యులు దుశ్శాలువా కప్పి సత్కరించి మెమెంటో అంధ జేశారు. అనంతరం పాస్టర్స్ అందరూ వచ్చే గ్రాడ్యుయేషన్ ఎన్నికల్లో గెలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సబ్బెళ్ల విజయ్ ప్రసాద్ రెడ్డి, పాస్టర్ గుమ్మడి మోజేష్, పాస్టర్ ఆగస్టీన్, కోణాల వెంకట్రావు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పడవల పోటీలకు చురుగ్గా ఏర్పాట్లు

**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్:** సంక్రాంతి సంబరాలు పురస్కరించుకొని ఆత్రేయపురం మండల పరిధిలోని ఆత్రేయపురం సమీపంలో ఈనెల 11 నుంచి ప్రారంభం కానున్న సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పడవల పోటీలకు ఏర్పాటు చురుగ్గా సాగుతున్నాయి. ఈ పోటీల్లో అనంతపురం చిత్తూరు, నెల్లూరు, గుంటూరు కృష్ణ, కోనసీమ ఏలూరు కర్నూలు, నాగాయలంక ప్రాంతాల నుంచి 15 మంది టీములు పడవల పోటీల్లో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా బుధవారం తాసిల్దార్ వై రాజేశ్వరరావు, మండల టిడిపి అధ్యక్షుడు ముదునూరి వెంకటరాజు, దండు శివ ఆధ్వర్యంలో పడవ పోటీల్లో పాల్గొనే జట్ల క్రీడాకారులు ధరించే టీ షర్ట్‌లను లాంచ్ చేశారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు

రంపచోడవరం, మేజర్ న్యూస్ : రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె వసుధ ఆధ్వర్యంలో కన్వీనర్ రవికుమార్ పర్యవేక్షణలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు కళాశాల తెలుగు విభాగం మహిళా సాధికారిక విభాగం వారు సంయుక్తంగా చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రంగోలి, మేకింగ్ పొంగల్, మెహందీ, కైట్ ఫ్లయింగ్, టగ్‌ఆఫ్‌వార్, మ్యూజికల్ చైర్స్, ఫాన్సీ డ్రెస్ పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వసుధ చేతులు మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చివరిగా క్యాంప్ ఫైర్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలకు ప్రథమ బహుమతి...ఏ.ఎస్.ఎన్.ఎం. ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ పాలకొల్లు వారు సంక్రాంతి సంబరాలో భాగంగా నిర్వహించిన కల్చరల్స్ విభాగంలో అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రథమ బహుమతి సాధించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వసుధ తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వసుధ విద్యార్థులను అభినందిస్తూ ఇటీవలే పాడేరులో జరిగిన కల్చరల్ విభాగంలో కూడా ఏఎస్ఆర్ జిల్లా స్థాయిలో మొదటి బహుమతి పొందారని పేర్కొన్నారు.

## ఎక్సైజ్ దాడులలో 600 లీ.బెల్లపు ఊట ధ్వంసం

**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం ఎక్సైజ్ సిఐ కె.వి.వి.డి.అర్జునరావు ఆదేశాల మేరకు ఆధ్వర్యంలో బుధవారం పెద్దాపురం సర్కిల్ పరిధిలోని పెద్దాపురంమండలంలోని కాం డ్రకోట గ్రామంలో సారాయి తయారీకి నిల్వ ఉంచిన సుమారు 600 లీ. బెల్లపు ఊట ధ్వంసం చేసి, కేసు నమోదు చేయడం జరిగిందని ఎక్సైజ్ సిఐ కె.వి.వి.డి.అర్జునరావు తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సైలు ప్రసాదరావు, చిట్టిబాబులు మరియు ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది

**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ :** ఏలేశ్వరం మండలం పెద్దానపల్లి, ఎర్రవరం గ్రామాల్లో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల వ్యవసాయ అధికారి బి జ్యోతి మాట్లాడుతూ ఎన్ పి ఎస్ ఎస్ యాప్ లో ప్రతీ ఒక్క రైతు రిజిస్ట్రేషన్ చేసుకుని తమ పొలంలో ఉన్న పురుగు మరియు తెగుళ్ల వివరాలను ఫోటో తీసి అప్లోడ్ చేయడం ద్వారా నివారణ మార్గాలు తెలుసుకోవచ్చన్నారు. పీఎండిఎస్ విత్తనాల సాగు ద్వారా భూసారాన్ని పెంచవచ్చని తద్వారా పంటకు అన్ని రకాల పోషకాలు అందుతాయని తెలిపారు.జీవన ఎరువులు అజోస్పైరిల్లం, రైజోబియం, పాస్పో బాక్టీరియాల వినియోగం ద్వారా చాలా వరకు ఎరువుల వాడకం తగ్గడంతో పాటు నాణ్యమైన పంటను పండించి మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుద్ధ సూర్యప్రకాష్ , సుంకర సత్యనారాయణ, గ్రామ నాయకులు బసా మహాలక్ష్మి ప్రసాద్ , మైరాల కనకరావు ఉగ్గిన సతీష్ , గ్రామ వ్యవసాయ మరియు ఉద్యానవన సహాయకులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించండి

– పి.డి.ఎస్.యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్ధూ

**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** రామచంద్రపురం మున్సిపాలిటీ పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పి.డి.ఎస్.యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్ధూ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీ పాఠశాలల్లో అనేక సమస్యలు ఉన్నాయని, కనీస మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రామచంద్రపురం మున్సిపాలిటీ పరిధిలో 6 హై స్కూల్స్, 16 వరకు ఎలిమెంటరీ స్కూల్స్ ఉన్నాయని అన్నారు.ఈ పాఠశాలల్లో బడుగు, బలహీన, పేద వర్గాల విద్యార్థులు వేలాది మంది విద్యార్థులు చదువుతున్నారని అన్నారు. మున్సిపాలిటీ పాఠశాలల్లో టీచర్స్ పోస్టులు భర్తీ చేయక విద్యార్థులకు సరైన విద్య బోధన అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మెగా డీఎస్సీ హామీ ద్వారా 50 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లాల్ బహదూర్ శాస్త్రి గర్ల్స్ హైస్కూల్స్‌లో ప్లే గ్రౌండ్ కోసం గతంలో ధనకోటి లేఅవుట్ ఇస్తూ రామచంద్రపురం మున్సిపాలిటీ వారు తీర్మానం చేశారని, ఆ తీర్మానం నేటి వరకు అమలు చేయలేదని, ఆ తీర్మానం అమలు చేయాలని అన్నారు. గత ప్రభుత్వం నాడు–నేడు ద్వారా అదనపు తరగతి గదులు నిర్మాణాన్ని చేపట్టిందని కానీ నిధులు లేక మధ్యలోనే వదిలివేశారని, కూటమి ప్రభుత్వం తక్షణమే లాల్ బహదూర్ శాస్త్రి గర్ల్స్ హైస్కూల్, రత్నంపేట, చాకలిపేట, పిల్లా వారి హైస్కూల్స్ లో నిధులు, సిమెంటు, ఇసుక లేక ఆగిపోయిన మున్సిపాలిటీ పాఠశాలల్లో అదనపు తరగతి గదులు తక్షణమే నిర్మాణం చేపట్టాలని, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న ప్రతి విద్యార్థికి తల్లికి వందన పథకాన్ని ఇవ్వాలని, మధ్యాహ్న భోజనం పథకానికి పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను పెంచాలని, మధ్యాహ్న భోజనం పథకం కార్మికులకు జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ పాఠశాలల్లో కంప్యూటర్ టీచర్స్ లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు, కంప్యూటర్ టీచర్ నియమించాలన్నారు. ప్రతి స్కూల్‌కి జల జీవన్ మిషన్ ద్వారా విద్యార్థులకు తాగునీరు అందించాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని రామచంద్రపురం మున్సిపల్ మేనేజర్ పి.ఎస్.ఎన్.మూర్తికి అందించారు.ఈ కార్యక్రమంలో అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంటపల్లి భీమశంకరం, చింతా రాజారెడ్డి, ఎ.అంజలి, బి.సురేఖ, వి.సంహిత, పి.నాగదేవి, రిక్షిత రమణి, సదా లక్ష్మీ దేవి, సి.హెచ్. సుచిత్ర తదితరులు పాల్గొన్నారు.

## 10న వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**రాజవొమ్మంగి, మేజర్‌న్యూస్ :** ముక్కోటి( వైకుంఠ) ఏకాదశిని పురస్కరించుకొని ఈ నెల 10న రాజవొమ్మంగి కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం ఉదయం 5 గంటల నుండి కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 6:30 కు ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేయడం జరిగిందని అలానే 9:30 కు లక్ష తులసి దళాలతో స్వామి వారికి పూజ చేయడం జరుగుతుందని తెలిపారు.

భక్తులు ఆలయ అభివృద్ధికిరూ 200 చెల్లించి తులసి దళాలతో స్వామివారికి పూజ చేయించుకోవచ్చన్నారు. సాయంత్రం 6 గంటల నుండి పలు అధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు యావన్మంది పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించవలసిందిగా కోరారు.

## శ్రీ శృంగార వల్లభ స్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి

### సందర్భంగా తెల్లవారుజామునుండి దర్శనాలు

**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** దేవదాయ శాఖ డిప్యూటి కమీషనర్ రమేష్‌బాబు, దేవదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఈ నెల 10వ తేదిన ఆలయాలకు వచ్చే భక్తులకు తెల్లవారుజాము 3.30 నుండి స్వామి వారి దర్శనాలు ఏర్పాటు చేయడం జరిగిందని కార్యనిర్వాహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు.

దీనిలో భాగంగా ఆయన తెలుపుతూ నిరంతరం ఉచిత దర్శనంతో పాటు స్పెషల్ దర్శనం, విశిష్ఠ దర్శనం, ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే భక్తుల సౌకర్యార్థం మంచినీటి సౌకర్యం, నీడకు టెంట్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఉచిత ప్రసాదాల పంపిణి నిర్వహించడం జరుగుతుందని, ఉచిత మెడికల్ క్యాంప్ కూడా ఏర్పాటు చేసినట్లు ఇఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వేదపండితులు పెద్దింటి నారాయణాచార్యులు, పురుషోత్తమాచార్యులు, పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

– పెద్దాపురం డిఎస్పి..

**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** సంక్రాంతి సందర్భంగా కోడిపందాలు పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు చేపడతామని పెద్దాపురం డిఎస్పి డి శ్రీహర్రాజు వెల్లడించారు. ఆయన ఏలేశ్వరం పోలీస్ స్టేషన్‌లో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా వినోదం కోసం ప్రభుత్వం ప్రోత్సహించే వాలీబాల్ కబడ్డీ వంటి ఆటలు ఆడుకోవాలని, ప్రభుత్వం నిషేధించిన కోడి పందెం పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించడం జరుగుతుందన్నారు. సంక్రాంతి పండుగలు సందర్భంగా జరిగే కోడి పందాలు, జూదం వంటి వాటిని ఆరికట్టుటలో భాగంగా కోడిపందాలు, జూదం నిర్వహించే వారిపైన, కోడి కత్తులు తాయరీ దారుల పైన ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని, వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అందులో భాగంగా ఏలేశ్వరం గ్రామానికి చెందిన ఎదురాడ మల్లేశ్వరరావు అను వ్యక్తిని అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుండి 160 కోడి కత్తులను స్వాధీన పర్చుకున్నామన్నారు. ఇది ఒక హెచ్చరికగా భావించాలన్నారు. అలాగే ప్రజలు కోడి పందాలు, జూదం వంటి వాటికి దూరంగా ఉండాలని, కుటుంబ సభ్యులతో సంతోషంగా సంక్రాంతి జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పత్తిపాడు సిఐ బి సూర్య అప్పారావు, స్థానిక ఎస్సై డి రామలింగేశ్వర రావు పోలీసు సిబ్బంది ఉన్నారు.